


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 24 | జూలై | 2025 | పేజీలు : 18


## గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద

# ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు

శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కార్యదర్శులకు ఆదేశం

ములుగు, సూర్య ప్రతినిధి జులై 23 (మేజర్ న్యూస్): వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు వాగుల వరద ఉధృతిని అధికారులతో కలిసి మంత్రి సీతక్క బుధవారం ఉదయం పరిశీలించారు. ములుగు జిల్లా లోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ, గుండ్లవాగు వరద ఉధృతిని పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మిగతా 2లో..









# దంచి కొట్టిన వాన

ఉప్పొంగి ప్రవహిస్తున్న బొగత

మత్తడి పోస్తున్న బయ్యారం పెద్ద చెరువు

మోరంచకు పెరిగిన వరద ఉధృతి

మానేరు వాగు చలివాగు వరద ఉధృతి

18.1 అడుగులకు పాకాల సరస్సు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 23, మేజర్ న్యూస్...

ఉమ్మడి వరంగల్‌జిల్లాలో దంచి కొడుతున్న వానలతో తడిసి ముద్దవుతోంది. కాసేపు గెరువిస్తూ కాసేపు కుండ పోతగా కురుస్తుంది. రెండు రోజుల నుండి ఎగువన కుర స్తున్న భారీ వర్షాలతో బయ్యారం మండలం పందిపం పుల, మసివాగు, కొంగర వాగు ఉధృతంగా ప్రవహించడంతో పెద్ద చెరువు లో నీటి సామర్థ్యం 16.5 అడుగులకు చేరి అలుగు పై నుండి నీరు పారుతుంది. అదేవిధంగా బయ్యారం మండలంలోని కొయగూడెం , సుద్దరేపు నుండి కంబాల పల్లికి వెళ్లే ప్రధాన రహదారి పై పంది పంపుల వాగు మసి వాగు రెండు పొటెత్తడంతో సుద్ద రేపు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డు పై వాగు నీరు పొంగి ప్రవహించడంతో రెండు గ్రామాల మద్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో కురిసిన వర్షాల కారణంగా అత్త చెరువు నుండి తూము నీరు చేరడంతో అధికారులు తూము నుండి వచ్చే వరదలు నిలుపుదల చేశారు. శనగకుంట గ్రామ సమీపంలో ఉన్న కూడలి ఒర్రె వాగు పైన వరద నీరు ప్రవహిస్తుండటంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి మిగతా 2లో..

పంది పంపుల వాగు ఉధృతితో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం

జలమయమైన జగన్నాథపురం

రమణక్కపేటలో కూలిన ఇల్లు

గుండ్ల వాగు, జలగలంచ వాగుల వరద ఉధృతి

---

ఉప్పొంగి ప్రవహిస్తున్న

## బొగత జలపాతం

బొగత జలపాతం సందర్శన నిలిపివేత



2 లో

# మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత

మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళలో చిరునవ్వు

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం..

మహిళలకు అసలైన గౌరవం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ




## ఉప్పరపల్లిలో దారుణ హత్య

కంకల ఉప్పలయ్య అనే వ్యక్తిని నరికి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు

ఉలిక్కిపడ్డ ఉప్పరపల్లి



3 లో

# దంచి కొట్టిన వాన



మొదటి పేజీ తరువాయి..

గంపోనిగూడెం గిరిజన పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కల్వర్ట్ వద్ద ఉధృతికి గండి పడి రోడ్డు తెగిపోయింది. అదేవిధంగా మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన సాదనపల్లి సారమ్మ ఇల్లు కూలిపోయింది. మానేరు వాగు ,చలి వాగువరద ఉధృతి తో ఉప్పొంగుతున్నాయి. మోరంచకు వరద ఉధృతి పెరుగుతుంది. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. గత రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు సరస్సుల్లోకి క్రమంగా వరద నీరు చేరుతుంది. వారం క్రితం వరకు పాకాల సరస్సులోఓ 17.6 అడుగుల నీరు ఉండేది. బుధవారం ఉదయానికి 18.1 అడుగులకు చేరుకుంది. పాకాల కింద సుమారు 20 వేల ఎకరాల కు పైగా ఆయకట్టు ఉంది. ఈ వర్షాలకు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లాలో ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన బొగత జలపాతానికి వరద ఉద్ధృతి పెరిగింది. దీంతో అధికారులు సందర్శకుల రాకను తాత్కాలికంగా నిషేదించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముత్యందర జలపాతాలు, మామిడిలొద్ది, కృష్ణపురం జలపాతాలు మొదలలైన వాటిని పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి అవసరమైతే అటవీ, పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదిలను ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.



## గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క


### భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి



మొదటి పేజీ తరువాయి..

గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ములుగు జిల్లాలో భారీ వర్షాలు నిన్నటి నుండి కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు. రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని, జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఉప్పొంగి ప్రవహిస్తున్న బొగత జలపాతం



వాజేడు జూలై 23 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వాజేడు మండలంలోని తెలంగాణ మినీ నయాగారాగా పిలవబడే బొగత జలపాతం ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఉప్పొంగి ప్రమాదకరంగా వరద ప్రవాహంతో ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు జలపాతం సందర్శనలను నిలిపివేశారు

## జఫర్ గడ్ తాసిల్దార్ గా రాజేష్ రెడ్డి



జఫర్ గడ్, జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల నూతన తాసిల్దార్ గా బైరెడ్డి రాజేష్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత 8 నెలలుగా జనగామ ఆర్డీవో కార్యాలయంలో పనిచేసి నట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తానని తెలిపారు. ఇక్కడ పని చేసే తాసిల్దార్ శంకరయ్య బదిలీపై స్టేషన్ ఘన్పూర్ లోని ఆర్డీవో కార్యాల యానికి వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన రాజేష్ రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత

వరంగల్, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: మహాలక్ష్మి పథకంతో మహిళలకు సాధికారత చేకూరుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరైనారు. నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మి తో మహిళా సాధికారతపై విద్యార్థులకు, మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, మేయర్, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతుందన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు 15.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 690 కోట్ల రూపాయలు ఆదా చేసుకోగా, వరంగల్ జిల్లాలో 4.54 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు190 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మహిళా సాధికారత





కోసం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లో అద్దెపై నిర్వహించుటకు మహిళా సంఘాలకు బస్సు తాళాలు మంత్రి అందజేశారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు మహిళా సంఘాలకు ఐదు ఆర్టీసీ బస్సులను అద్దెపై నిర్వహించుటకు త్వరలో బస్సులను అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులకు సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వాలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ గా

## కె.అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై 23, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా కె.అనిల్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ల ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.కె.అనిల్ కుమార్ గతంలో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి పనిచేసి మహబూబాబాద్ కు బదిలీ పై వచ్చారు.

## జలమయం అయిన జగన్నాధపురం



వాజేడు జూలై 23 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలోని 163వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డు హైటు లేపడంతో జగన్నాధపురం గ్రామంలోని నివసిస్తున్న నివాస గృహాలలోకి వర్షం చేరింది. అక్కడున్న అధికారులకు కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని ఈ భారీ వర్షానికి తమ ఇల్లు కూలిపోతాయంటూ లబోదిబోమంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు పోయే విధంగా డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో వ్యాధులు సంభవించే అవకాశం ఉందని గతంలో కూడా ఈ జగన్నాధపురంలో వ్యాధులు సంక్రమించి చనిపోయిన దాఖలు ఉన్నాయని ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు

## బారీ వర్షానికి కూలిన గడ్డి ఇల్లు



మంగపేట, జులై 23, సూర్య (మేజర్ న్యూస్):మంగళవారం రాత్రి కురిసిన బారీ వర్షానికి మండలంలో రమణక్కపేట గ్రామానికి చెందిన సాధనపల్లి సారమ్మ గడ్డి ఇల్లు బుధవారం ఉదయం కూలి పోయింది. ఆ సమయంలో బాధితురాలు ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం నాశనం అయ్యి సుమారు 1.5 లక్షల ఆస్థి నష్టం జరిగిందని వాపోయింది. ఇల్లు కూలి పోవడంతో నిలువ నీడ లేకుండా పోయిందని వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి ఇల్లు మంజూరు చేయాలని బాధితురాలు కోరుతుంది.

# భారీ వర్షాలతో జిల్లా అతలాకుతలం

### జలమయమైన నివాసాలు

### పొంగిపొర్లుతున్న వాగులు

### నీటితో కళకళలాడుతున్న చెరువులు కుంటలు

ములుగు, సూర్యప్రతినిధి జులై 23 (మేజర్ న్యూస్): బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రజలు అతలాకుద్రమయ్యారు మంగళవారం అర్ధరాత్రి నుండి ఎడిటర్ లేకుండా బుధవారం సాయంత్రం వరకు వర్షం కొనసాగుతూనే ఉంది నీ పద్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న చిన్న చిన్న కుంటలు చెరువులు నీటితో కలకల్లాడాయి కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉప్పొంగి రావడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి పరువు ఇళ్లలోకి వర్షం నీరు వచ్చి చేరడంతో పిల్లల పాపలతో ముతాముల అటుకులపై ఏర్పాటు చేసుకున్నారు నిత్యవసర వస్తువులు వర్షం నీటిలో నానిపోవడంతో దిక్కుతోచక ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివచ్చారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం నమోదయింది మంత్రి సీతక్క వరద ముక్కు ప్రాంతాలను పరిశీలించిన తో పాటు అధికారులను అప్రమత్తం చేశారు మరోవైపు జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు జిల్లా అధికారులు పూర్తిగా యుద్ధ ప్రాతిపదికన వర్ష సహాయ చర్యలకు సన్నద్ధంగా నిలిచింది.



మంగపేట మండలం అత్తచెరువు కాలువ లీకేజీ వల్ల జనావాసాల్లోకి వరద నీరు రావడంతో స్థానిక పాఠశాలలో తాత్కాలిక పురావస కేంద్రాన్ని అధికారులు ఏర్పాటుచేసి వర్ధన్ బాధితులకు ఓదార్పు కలిగించారు జలమయం అయ్యాయి అనేక ఇతర గ్రామాల్లో వరద నీరు ముంచెత్తగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు పెద్ద సంఖ్యలో దెబ్బతిన్నాయి.





## ములుగు జిల్లాలో భారీ వర్షాలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి



ములుగు, సూర్యప్రతినిధి జులై 23 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో వారం రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున లోతట్టు ప్రాంతాలలో, గోదావరి పరి వాహక ప్రాంతాల లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షిణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, 100 ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉప్పరపల్లిలో దారుణ హత్య

### కంకల ఉప్పలయ్య అనే వ్యక్తిని నరికి

### చంపిన గుర్తు తెలియని వ్యక్తులు... ఉలిక్కిపడ్డ ఉప్పరపల్లి



కేసముద్రం,జూలై 23: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామంలో దారుణ హత్య జరిగింది. గ్రామానికి చెందిన కంకల ఉప్పలయ్య (56) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు నరికి చంపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు ఉప్పలయ్య బుధవారం గ్రామ శివారులోని మస్జీద్ సమీపంలో గొర్రెలను మేపుతున్నాడు. మధ్యాహ్న సమయంలో అటువైపు వెళ్లిన కొంతమంది వ్యక్తులు హత్య గావింపబడి రక్తపు మడుగులో ఉన్న ఉన్న ఉప్పలయ్య ను చూసి భయాందోళన చెంది, విషయాన్ని గ్రామస్తులకు తెలుపగా గ్రామ ప్రజలు ఉలిక్కిపడి,భారీ సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాగా విషయం తెలుసు కున్న మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య,కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, నరేష్,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో



కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని,మృతదేహాన్ని పరిశీలించి,వివరాలు సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కాగా మృతుడు ఉప్పలయ్యకు తన సమీప బంధువులకు మధ్య వ్యవసాయ భూమి (ఆస్తి) విషయమై గొడవలు జరుగు తున్నాయని,ఈ క్రమంలో ఉప్పలయ్య హత్యకు గురి కావడం పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామ ప్రజలు చర్చించు కుంటున్నారు.ఉప్పలయ్య హత్య విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# రేగొండలో విద్యా, వైద్యంపై కలెక్టర్ దృష్టి

### గురుకులం, ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

### భోజన నాణ్యత, సీజనల్ వ్యాధుల నివారణపై కీలక ఆదేశాలు

### రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేక అధికారుల నియామకం

రేగొండ, జూలై 23, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్, స్టోర్రూమ్, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం వంటి పదార్థాల నాణ్యతపై మానిటరింగ్ ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఏర్పడిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని హెచ్చరించారు. విద్యార్థులకు అసౌకర్యం కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కూరగాయల నిల్వకు ప్రత్యేక ర్యాకులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్లో వసతులు, సౌకర్యాలపై సమీక్ష కోసం నియమిత అధికారులు నియమిత పాఠశాలలను సందర్శించి సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వారి ఫీడ్బ్యాక్ ఆధారంగా త్వరలో ప్రిన్సిపాల్స్, ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ రోగుల హాజరు నమోదు, చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే మెరుగైన వైద్యసేవలు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ల్యాబ్, ఫార్మసీ, ఇన్పేషెంట్ వార్డులను పరిశీలించిన ఆయన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధులు పుట్టిన మండలంలోని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై సమాచారం ఇవ్వాలని, అవసరమైన అన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా. శ్రీదేవి, వైద్యులు డా. హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.










## రైతులకు ఊరట

### భారీ వర్షాలతో రైతుల్లో ఆనందం

### మోరంచకు పెరుగుతున్న వరద ఉధృతి

### కుంటల్లోకి చేరుతున్న వర్షం నీరు



గణపురం రూరల్ జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం నుండి ప్రారంభమైన వర్షం రైతులకు ఊరటనిచ్చింది. వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి భారీ వర్షాలు లేకపోవడంతో రైతులు నిరాశలో ఉన్నారు. చెరువులు కుంటలు నీరు లేక వెలవెలబోతున్న సమయంలో వర్షాలు ప్రారంభం కావడం రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఇప్పటికే మండలంలో వరి నార్లు పోసి వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి భారీ వర్షాలు కొంత ఊరటనిచ్చాయి. పత్తి పంటలకు కూడా వర్షాలు ప్రాణం పోశాయి. మంగళవారం ప్రారంభమైన వర్షం బుధవారం సాయంత్రం వరకు కురుస్తుండడంతో మొరంచవాగుకు వరద ఉధృతి పెరుగుతుంది.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హసన్ పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

హసన్ పర్తి, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి విభాగాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పేషెంట్స్ తో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీని సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసు కున్నారు. ఈ-ఔషధి పోర్టల్ లో ఫార్మసికి కావాల్సిన మందులను ఎలా ఇండెంట్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి కార్యక్రమంలో బీపీ,షుగర్ లాంటివి ఏ విధంగా స్క్రీనింగ్ చేస్తున్నారని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను ఏ విధంగా అందుతున్నాయి అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు.



అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి నమూనాలను ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణము ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. అవసరమైన మందులు అన్ని ఫార్మసీలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, యుపి హెచ్సి వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వరద ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

**గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా**

**ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి**

**ప్రమాద స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష**




ములుగు, సూర్యప్రతినిధి జూలై 23 (మేజర్ న్యూస్): భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లాలో ఎలాంటి ప్రాణా నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. బుధవారం సాయంకాలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అధ్యక్షతన వరదలపై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్న ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు వరద ముప్పును ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను మంత్రి సీతక్క అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లు ఉండడంతో పర్యాటకులు జల పాతాళ వద్దకు వెళ్లకుండా కట్టడి చేస్తూ పలు రకాల బొమ్మలతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వరదల కారణంగా నష్టపరిహారం చెల్లిస్తామో కానీ ప్రాణాలు మాత్రం తీసుకురాలేమని, నిరంతరం అధికారులు 24 గంటల పాటు విధులను నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. మన జిల్లాలో వంద కిలోమీటర్ల మేర గోదావరి పరివాహక ప్రాంతం ఉందని ఇతర రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిస్తే ఆ వర్షపు నీరంతా ఇక్కడి ప్రాంతం నుండే తరలిపోతూ గ్రామాలను ముంచేస్తుందని, 1986 సంవత్సరంలో జరిగిన సంఘటన భయాందోళనలు గురిచేసిందని, తిరిగి 2022, 2023 సంవత్సరాలలో పలు రకాల సంఘటనలు జరిగాయని వివరించారు. గతంలో ఇదే ప్రాంతంలో టర్నాడో సుడిగాలి కారణంగా లక్షలాది చెట్లు కూలిపోవడం జరిగిందని, అలాంటి సుడిగాలి గ్రామాల పైకి వస్తే ఎలాంటి విపత్తు జరుగుతుందో ఊహించకుండా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నీరు గ్రామాల్లోకి రాకుండా ఏటూరునాగారం, మంగపేట మండల సమీపంలో కరకట్టల నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిరంతరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలని అన్నారు. జిల్లాలో ఎప్పుడూ వరద ముప్పు జరిగిన రాత్రి వేళలో జరుగుతుండడంతో ప్రాణ నష్టం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని జరిగే ముప్పును అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో డబ్బులను వాడుకోవడానికి కలెక్టర్లకు ఇటీవలనే ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను కేటాయించారని, రాష్ట్రంలోనే ములుగు జిల్లాను రెడ్ జోన్ గా వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారని తెలిపారు. ఈనెల 27 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రభుత్వ ఉద్యోగులు సెలవులపై వెళ్లవద్దని కోరారు. చేపల వేటకు వెళ్లే వారిని కట్టడి చేయాలని, ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో కురుస్తున్న వర్షం నీటిని బయటి ప్రాంతాలకు తరలించడానికి పలు రకాల వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ వరద ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ముందస్తుగా నాలుగు బోట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. జిల్లాలో 800 పైగా పలు రకాల చెరువులు ఉన్నాయని, ప్రస్తుతం వాటిలో మీరు నిలకడగా ఉందని, లోతట్టు గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను పలు ఆస్పత్రులకు తరలించడం జరిగిందని, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా 11 స్థలాలలో ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉండడంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని, డిడిఆర్ఎఫ్ బలగాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేపడుతున్న పనులను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# కలెక్టరేట్ లో ఎరువుల ఫిర్యాదుల సెల్

**అధిక ధరలకు విక్రయిస్తే 8977745512ఫోన్ నెంబర్ కి తెలియజేయండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: ఎరువులకు సంబందించిన ఫిర్యాదులను తెలియజేయడానికి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు సెల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవన్నారు.



రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటే వెంటనే తమకి తెలియజేయాలని ఇందుకోసమే ఫిర్యాదుల సెల్ ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 8977745512 నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామ పరిధిలో రెవెన్యూ, ఏ ఈ ఓ అధికారులతో ఒక బృందాన్ని నియమించి ఎరువుల అమ్మకం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరలు, స్టాక్ వివరాలు తెలిసేలా షాప్ బయట తప్పకుండ డిస్ప్లే చేయాలనీ, ఎరువుల అమ్మకం గురించి ప్రతీ డేటా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్య కార్మిక సంఘం మహాసభను విజయవంతం చేయండి

జఫర్ గడ్, జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 26 తేదీన పాలకుర్తిలో జరిగే తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు జయప్రదం చేయాలని మత్స్యకారుల సంఘం అధ్యక్షులు అన్నవేన బిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమ నరసయ్య అనబోయిన సంపత్, భాష బోయిన సుధాకర్, భాష బోయిన అనిల్ కాట కృష్ణ , కుక్కల సారంగం, ఛిజి. సందీప్ ,తాళ్ల పెల్లి ఉపేందర్. రాజశేఖర్, కొమురెల్లి, కుక్కల చందర్ తదితరులు పాల్గొన్నారు



## వెంకటాపురం చర్ల తాత్కాలికంగా రాకపోకలు బంద్

వెంకటాపురంనూగూరు జూలై 23 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని యాకన్నగూడెం గ్రామ సమీపంలో రాళ్ళవాగు వంతెన నిర్మాణంలో ఉన్నందున తాత్కాలికంగా వేసిన దారి రాళ్లవాగు ఉధృత వలన కొట్టుకొని పోయింది. కావున చర్ల మరియు వెంకటాపురం మధ్య రాకపోకలు నిలిపివేయడం జరిగింది. వాహనదారులు గమనించి భద్రాచలం వైపు వెళ్లేవారు ఏటూరునాగారం-మణుగూరు మీదుగా వెళ్లవలసిందిగా వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సిబ్బంది పాల్గొనడం జరిగింది

## జలమయం అయిన జగన్నాధపురం



వాజేడు జూలై 23 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలం లోని 163వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డు హైటు లేపడంతో జగన్నాధపురం గ్రామంలోని నివసిస్తున్న నివాస గృహాలలోకి వర్షం చేరింది. అక్కడున్న అధికారులకు కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని ఈ భారీ వర్షానికి తమ ఇల్లు కూలిపోతాయంటూ లబోదిబోమంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు పోయే విధంగా డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో వ్యాధులు సంభవించే అవకాశం ఉందని గతంలో కూడా ఈ జగన్నాధపురంలో వ్యాధులు సంక్రమించి చనిపోయిన దాఖలు ఉన్నాయని ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## వర్షాలకు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



వర్ధన్నపేట జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: వరుసగా కురుస్తున్న వర్షాలకు వ్యాధులు ప్రజల అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలె దవాఖాన వైద్యురాలు నేహా ఫాతిమా తండా ప్రజలకు సూచించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని నీలగిరి స్వామి తండాలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నేహా ఫాతిమా మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈగలు దోమలు సంచారం చేయకుండా చూడాలన్నారు. ప్రతిరోజు శుభ్రంగా స్నానం చేయాలన్నారు భోజనం చేసేముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుకోవాలని సూచించారు. వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజలు వర్షాకాలంలో ఆరుబయట తినుబండరాలను తినకూడదని వాటితో వ్యాధులు ప్రబల అవకాశం ఉన్నందున ఎవరు కూడా రోడ్లపై అమ్మే వాటిని తినకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జ్ఞాన సుందరి, కమలాగ్రేస్, స్వర్ణకుమారి, మాత్యాస్ శ్యామ్ , ఏఎన్ఎంలు అరుణ, కొండేటి అనిత, ఆశా వర్కర్లు కొండేటి భాగ్య, అనిత, సరిత, కలకోట అనసూర్య, ఉమా , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పై నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఆర్టీసీ ని బలోపేతం చేయడమే కాకుండా నమ్మకాన్ని పెంచినట్లు అయిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.బుధవారం జనగామ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంతో విజయవంతంగా ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పయనిస్తున్నందున వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూఒక్క జనగామ డిపో లో 2.26 కోట్ల మహిళలు ప్రయాణించి 108.96 కోట్లు ఆర్టీసీ ప్రగతి సాధించినట్లు తెలిపారు. ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని, మహిళలు ఎక్కని బస్సు లేదన్నారు. బస్సుల ద్వారా ఆదాయం సమకూరడంతో మహిళా సంఘాలు బస్ లను కొనుగోలు చేసి తద్వారా లబ్ధి పొందడమే కాక ఆ బస్సులకు యజమానులుగా మారారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు సాధికారిత దిశగా





కొనసాగటం ఇది ఒక తార్కాణంగా పేర్కొన్నారు.ఏఎస్పి పండేరి చేతన్ నితిన్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ లాభాల బాటల పయనించడం సంతోషకరంగా ఉందన్నారు. అందుకు మహాలక్ష్మి పథకమే కారణంగా తెలియజేశారు. బస్టాండ్ లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రయాణికులకు మరింత భద్రత కల్పించాలన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి ఆర్టీసీ ప్రగతిని తెలియజేస్తూ ఒకప్పుడు 36 వేల మంది ప్రయాణించే ఈ ప్రాంతం 56 వేల మంది ప్రయాణికులతో 66 శాతం మహిళలతోనే ప్రయాణాలు కొనసాగుతున్నట్లు వివరించారు. 97 ఆర్టీసీ డిపోలకు సంబంధించిన 341 బస్ స్టేషన్లలో ఈ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ప్రగతి బాటలో పరుగులు పెడుతున్నదని అందుకు ఆర్టీసీ ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ అదనపు పిడి నూరుద్దీన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మమత, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ఉచిత మహిళ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# పంట పొలాలకు సాగునీరు విడుదల

### ఘనపూర్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి పంట పొలాలకు సాగునీటి విడుదల-చేసి మాట నిలబెట్టుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్ జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య) : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ రైతుల కోసం మరోపర్యాయంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి బుధవారం. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఘనపూర్ రిజర్వాయర్ నుండి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి ప్రధాన కాలువ ద్వారా నీటిని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చూడాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో ఇచ్చిన మాట మేరకు ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేశామని తెలిపారు. ఈ నీరు మా రైతుల పంటలకు జీవనాడిగా మారుతుంది అని అన్నారు. ఇప్పటికే వర్షాలు ఆలస్యంగా రావడంతో, ఖరీఫ్ సీజన్లో సాగు పనులు నిలకడగా సాగలేకపోతున్న నేపథ్యంలో ఈ నీటి విడుదల రైతులకు పెద్ద ఊరటను కలిగించనుందన్నారు. రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడం వల్ల పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లోని పంట పొలాలకు తగిన నీటి సరఫరా అందం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజల యొక్క సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో





పనిచేస్తున్నామన్నారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఇందిరమ్మ ప్రభుత్వం పై బురద జలాలని ప్రయత్నం చేస్తున్నారని ఆమె అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రాకుండా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలన్నారు. వర్షాలు సరిగా రాకున్నా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కావున రైతులు నీటిని పంట పొలాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతన్నల యొక్క అవసరాన్ని దృష్ట్యా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం కృషికి స్థానిక రైతులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి



**కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**రైతు ఫోన్ నెంబర్ తో సహా అమ్మకాల వివరాలు ఉండాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ లు చేయాలి**

**రిజిస్టర్ లను అప్డేట్ చేయాలి**


**అవసరమైన సబ్జెక్టులను రివిజన్ చేయాలి**

**100 శాతం హాజరు ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**రఘునాథపల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**





రఘునాథపల్లి, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, పీహెచ్ సి, ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ హాజరైన టీచర్ల వివరాల రిజిస్టర్, మధ్యాహ్న భోజనం కి సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం క్లాస్ రూమ్ లకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాల పైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుందా,మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని,అలాగే ఫుడ్ కమిటీ లో ఉన్న విద్యార్థులు ప్రత్యేకంగా భోజనం నాణ్యత గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలను, కిరాణం సామాగ్రి ని ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు .10 వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వంద శాతం అందరూ పాస్ అవ్వాలన్నారు.హైఎస్ట్ మార్క్ లు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.ఏ ఏ విద్యార్థులు ఏ సబ్జెక్ట్ ల్లో వీక్ గా ఉన్నారో ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్ లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలకి వచ్చేలా మానటరింగ్ చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీ ని కలెక్టర్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులకు ఎంత క్వాంటిటీ తో వంట తయారు చేస్తున్నారని, పరిశుభ్రమైన నీటి తోనే వంట చేయాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. అనంతరం పీహెచ్సి ని సందర్శించి అధికారుల అటెండెన్స్ రిజిస్టర్, ఓపి, టీబీ ముక్తా భారత్ అభియాన్,గర్భిణీల నమోదు కు సంబందించిన రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్ని అంశాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే డెలివరీ లు చేయాలని, అందులోను నార్మల్ డెలివరీ లు అయ్యేలా చూడాలన్నారు. అనంతరం మండలం లోని వెంకటేశ్వర, లక్ష్మి ఫర్టిలైజర్ షాప్ లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. షాప్ ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డు ను కలెక్టర్ ముందుగా పరిశీలించి, ఆ తర్వాత ఇప్పటివరకు ఎంత మంది రైతులకు యూరియా అమ్మారు, ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారని షాప్ యాజమాన్యం ను అడిగి తెలుసు కున్నారు. గోదాం లో ఉన్న స్థాక్ ను కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎలాంటి యూరియా కొరత లేదని అనవసరం గా కొరత సృష్టి స్తే ఉపేక్షించేది లేదన్నారు. పక్కాగా అమ్మకాలు జరగాలని, ఏ రైతుకు ఎంత అమ్ముతున్నారో, వారి ఫోన్ నెంబర్ తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసిల్దార్ ఎంపీడీవో, మెడికల్ అధికారి తదితరులు పాల్గొన్నారు



# స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు పై స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ ను కలిసిన ఎమ్మెల్యేలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ టూరిజం ప్లాజా లోని తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ ను బుధవారం వారి కార్యాల యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యలు నాయిని రాజేందర్ రెడ్డి , కేఆర్. నాగరాజు లు కలిశారు. ఈ సందర్బంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు నాయిని ,కేఆర్ నాగరాజులు చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు అవశ్యకతను వివరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉనికిచర్ల వద్ద జాతీయ రహదారి 163కి అనుకోని ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో స్పోర్ట్స్ పాఠశాల ఏర్పాటుకు స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి మద్దతుతో ఆగస్టు 15న స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించేం దుకు తాత్కాలిక భవనాన్ని, మౌలిక సదుపాయాలను కల్పించేం దుకు



సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ స్పోర్ట్స్ పాఠశాలను ఆగస్టు 15న ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# వరి పొలంలో ఇసుక మేటలు

## ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు వేడుకోలు

మంగపేట, జులై 23, సూర్య (మేజర్ న్యూస్):బారీగా కురిసిన వర్షం కారణంగా మండలంలోని రామచంద్రునిపేట గ్రామానికి చెందిన కౌలు రైతు గిరగాని నర్సయ్య 6 ఎకరాల వరి పొలంలో ఇసుక మేటలు వేయడంతో బాధిత రైతు లబోదిబో మంటున్నాడు. కొత్తచీపురు దుబ్బ గ్రామంలోని కప్ప వాగు చెక్ డ్యామ్ సమీపంలో తాను కౌలు చేసుకుంటున్న 6 ఎకరాల వరి పొలంలో ఇసుక మేటలు వేసి లక్ష 50 వేల రూపాయల నష్టం వాటిల్లిందని సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వం స్పందించి పంట నష్టం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

### పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ

# నిత్యం శానిటేషన్ నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**కేజీబీవీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ**





గూడూరు జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య): పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం శానిటేషన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు, బుధవారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మండల కేంద్రం లోనీ కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, ప్రతీ సబ్జెక్టుపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బోధనలు కొనసాగిం చాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం సానిటేషన్ నిర్వహించాలని , డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ విధిగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు,జిల్లాలోనీ ప్రత్యేక అధికారులు అందరూ వారికి కేటాయించిన అన్ని వసతి గృహాలను విధిగా తనిఖీ చేసి నివేదికల సమర్పించాలని ఆయన ఆదేశించారు, అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సూచనలు అందించారు ప్రాథమిక పరీక్ష ల్యాబ్ ను పరిశీలించారు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా మెరుగైన వైద్య సేవలను ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని ఆసు పత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని నిత్యం వైద్యు లు సిబ్బంది ప్రజలకు అందుబాటు లో ఉంటూ ముందస్తు జాగ్రత్తలు వహిస్తూ అప్రమత్తంగా ఉండా లని ఆయన ఆదేశించారు అందించాలని ఈ కార్యక్రమంలో కేజీవీపీ ప్రిన్సిపాల్, పిహెచ్సి డాక్టర్లు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 23 మేజర్ న్యూస్: జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.పొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు. సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద ఉండొద్దని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు ఆరా తీసిన కలెక్టర్



హసన్ పర్తి, జూలై 23, మేజర్ న్యూస్ సూర్య: హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసు కున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు.



డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన భోజనం బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్టట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికారడ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


**TALLA PADMAVATHI GROUP OF INSTITUTIONS**

**NOTIFICATION FOR ADMISSION IN 'B' CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2025-26**

| | | COURSE | TOTAL INTAKE | 'B'CATEGORY |
|---|---|---|---|---|
| **TALLA PADMAVATHI COLLEGE OF PHARMACY** (Approved by AICTE, PCI New Delhi, Affiliated to KU), Ours, Kareemabad, Warangal, Telangana. Contact: 9849945165 Website:www.talp.tp-pharma.in | **TGEAPCET CODE: TALP** | B.PHARMACY | 100 | 30 |
| | | PHARM.D | 30 | 09 |
| | **TGPGECET CODE: TALP1** | M. PHARMACY PHARMACEUTICS | 15 | 04 |
| | | PHARMACEUTICAL ANALYSIS | 15 | 04 |
| | | PHARMACOLOGY | 12 | 04 |
| | | INDUSTRIAL PHARMACY | 15 | 04 |
| | | PHARM.D(PB) | 10 | 03 |
| **TALLA PADMAVATHI PHARMACY COLLEGE** (Approved by AICTE, PCI New Delhi, Affiliated to JNTUH), Ours, Kareemabad, Warangal, Telangana. Contact: 9849665732 Website:tpcp.tppharma.in | **TGEAPCET CODE: TPCP** | B.PHARMACY | 100 | 30 |
| | | PHARM.D | 30 | 09 |
| | **PGECET CODE: TPCP1** | M. PHARMACY PHARMACEUTICS | 15 | 04 |
| | | PHARMACEUTICAL ANALYSIS | 15 | 04 |
| **TALLA PADMAVATHI COLLEGE OF ENGINEERING AUTONOMOUS** (Affiliated to JNTUH, Approved by AICTE, New Delhi) NAAC ACCREDITED Tekulagudem Road, Somidi, Kazipet, Hanamkonda. Website:www.tpce.in Ph: 0870-2975912,9985380318,7799116483 | **TGEAPCET/TGICET CODE: TPCE** | B.Tech (CSE) | 120 | 36 |
| | | B.Tech (ECE) | 60 | 18 |
| | | B.Tech (CSE-AI&ML) | 60 | 18 |
| | | M.B.A | 120 | 36 |

Applications are invited for admission into B.Pharmacy/B.Tech/M.Pharmacy/Pharm.D, Pharm.D(PB),MBA Category 'B' seats for the above courses for the academic year 2025-2026. Applications can be obtained at the office or can be downloaded from respective websites. Admissions will be made as per norms.

Sd/-
**Secretary & Correspondent**



## అ౹రెం ఎల్లమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మంత్రి సీతక్క

తాడ్వాయి జూలై 23మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అ౹రెం లచ్చు పటేల్ తల్లీ అ౹రెం ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరామర్శించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కల్యాణి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర, సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ చైర్మన్ పాక సాంబయ్య, అనంతరెడ్డి,వెంకన్న, చేర్ప రవీందర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వ్యాధితో వృద్ధుడి ఆత్మహత్య

పర్వతగిరి (జూలై 23 )సూర్య న్యూస్ : అనారోగ్యం మానసిక వ్యాధితో బాధపడుతూ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పర్వతగిరి మండలంలో సిత్య తండాలో జరిగింది. ఎస్ఐ ప్రవీణ్ కథనం ప్రకారం రామావత్ పంతులు( 83) అని వృద్ధుడు మానసిక వ్యాధితో బాధపడుతూ ఈనెల 21న కోడి పేను మందు తాగాడు. చికిత్స నిమిత్తం ఎంజిఎం తరలించగా మరణించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తాం



పర్వతగిరి ,(జూలై 23 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని రావూరు మోతియతండ గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడుతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ప్రజా నాయకుడు కె.ఆర్ నాగరాజు నాయకత్వంలో పర్వతగిరి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న మా శాసనసభ్యులు నాగరాజు కి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి మాటను ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చెసి ఇచ్చిన మాట నిలుపుకుంటాం అని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 45 వేల పైచిలుకు పేదవాళ్లకు సన్న బియ్యమ్ అందిస్తున్నామని, ప్రతి అర్హునికి రేషన్ కార్డుల్లో అందిస్తున్నామని, రైతు సోదరులకు, మహిళ తల్లులకు వడ్డీ లేని రుణాలు బోనసు రుణమాఫీ అనేక రకాలుగా సంక్షేమ ఫలాలు పేదల అదే విధంగా మా పార్టీ శ్రేణులు పార్టీ నాయకులు గ్రామాల్లో పనిచేస్తున్నారని, గత ప్రభుత్వం దళారీ వ్యవస్థలతో నడిపించింది కానీ మా ప్రజా ప్రభుత్వం దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు వారి ఇంటి వద్దకే చేరే విధంగా మేం పని చేస్తున్నామని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో రావూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆబర్ల రవి, ముత్య తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మేఘావత్ రవి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కొమ్ము రమేష్, మాజీ సర్పంచ్ నోముల రమేష్, విజయదర్, రవి, హేమ్లా నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం




**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, డిమాండ్**

**ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలి**

**వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో**

**అంబేద్కర్ సెంటర్ లో నిరసన**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 23 మేజర్ న్యూస్: జిల్లాకేంద్రంలో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంధ్ జయప్రద మైంది.ఈ సందర్భంగా వామ పక్ష విద్యార్థి సంఘ నాయకులు అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు లు మాట్లాడుతూ విద్యరంగ సమస్యలు పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్,ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ స్కూల్ వ్యాన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ



సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు విద్యాసంస్థలబంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల జూనియర్ డిగ్రీ యాజమాన్యాలకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మేడి శేఖర్ మణికంఠ వరుణ్ వికాస్ పొంగంటి రాజేష్ అజయ్ పవన్ ముద్దమల్ల విష్ణు హర్షవర్ధన్ నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలి

**వికలాంగుల హక్కుల పోరాట సమితి**

**జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్**

భూపాలపల్లి టౌన్ జులై 23 మేజర్ న్యూస్ సూర్య:పెన్షన్ దారుల జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, విజ్ఞప్తి బుధవారం జిల్లా కేంద్రంలో సన్నాక సమావేశం నిర్వహించారు.సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు చిన్న మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్ర మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ ఈ సమావేశానికి 25న మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 6000,వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతానని ఎన్నికల ముందు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలైనా పెన్షన్ పెంచాలని అమలు చేయాలని రాష్ట్రంలో సామాజిక పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ సందర్భంగా అన్ని సమస్యలను ప్రస్తావించేందుకే ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు నోముల శ్రీనివాసులుమాదిగ, జిల్లా ఉప



అధ్యక్షుడు దోరణాల రాజేంద్ర, భూపాల్ పల్లి నియోజవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ అంతర్పుల సురేష్, మాదిగ యువసేన జిల్లా నాయకులు మంద తిరుపతి, భూపాల పల్లి టౌన్ ఇంచార్జ్ మిరపట పాని మాదిగ, భూపాల పల్లిమండల అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య మాదిగ, భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు రేణిగుంట్ల రవి మాదిగ, ఎమ్మెస్ పి టౌన్ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల వైకుంఠం, పెరిక బాబు, కుమ్మర అనిల్ లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు వేశారు...డ్రైనేజీని మరిచారు

### అధికారుల నిర్లక్ష్యంతో ఇళ్లలోకి వర్షం నీరు

### ఆందోళనలో ముంపు బాధితులు

### సమస్యాత్మక ప్రదేశాన్ని సందర్శించిన

### మాజీ సర్పంచ్ ఉద్యమారి మహేష్



టేకుమట్ల జూలై 23 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం నుండి వయా అంకుషాపూర్,సోమనపల్లి సుబ్బక్క పల్లి, నవాబ్ పేట వరకు ఇటీవల సిసి రోడ్డు, తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఆయా గ్రామాలలో సిసి రోడ్లు వేశారు కానీ. డ్రైనేజీ కాలువల నిర్మాణము సంబంధిత అధికారులు మరిచిపోయారని, సమస్యాత్మక దేశాన్ని సందర్శించినట్లు సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ద మారి మహేష్ యాదవ్ బుధవారం తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు టేకుమట్ల మండల కేంద్రంతో పాటు అంకుషాపూర్, సోమనపల్లి గ్రామాలలో గతంలో రోడ్డుకు ఇరుపక్కల డ్రైనేజీ కాలువలు నిర్మాణమై ఉండేవని వర్షం కురిసినప్పుడు అట్టి వర్షపు నీరు కాలువల ద్వారా ప్రవహించిపోయేదని,



ఇటీవల ఆయా గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణం అనంతరం డ్రైనేజీ కాలువలు పునర్నిర్మానం చేయలేదని, గత రెండు రోజులుగా అతిగా కురుస్తున్న వర్షాల వల్ల వర్షపు నీరు ఇండ్లలో చేరుతున్నాయని, సోమనపల్లి గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్ అన్నారు. మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో ఉన్న సైడ్ డ్రైనేజీ కాలువలు రోడ్డు కింద పోవడంతో ఇళ్లలోకి నీరు వస్తున్నాయని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఆయా గ్రామాల ప్రజల పాలిట శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ కాలువల మంజూరు చేయించి డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలని సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ద మారి మహేష్ యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. ఆయన వెంట అబ్బేంగుల రాజయ్య,కొత్తపల్లి సంపత్, మారేపల్లి రవి గుర్రపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి



పర్వతగిరి (జులై 23 )సూర్య న్యూస్: బుధవారం ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్ లతో సీజనల్ వ్యాధులు, పారిశుధ్య పనులు, ఇందిరమ్మ ఇళ్లు, వనమహోత్సవం మరియు నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు ఉన్నందున అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, అంటువ్యాధులు సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలు పడుతున్న సమయంలో కరెంట్ స్తంభాల దగ్గరకు ప్రజలు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని కోరారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులు అందరూ కూడా పనులు మొదలుపెట్టెలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మీద రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని మండలాల మేస్త్రీ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందుకు గాను మన మండలంలో ప్రతి గ్రామం నుండి 2 మేస్త్రీ లను శిక్షణ కార్యక్రమంనకు పంపించాలి అని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన టార్గెట్స్ ప్రకారం అన్ని గ్రామాల్లో ఫిట్టింగ్ మరియు ప్లాంటింగ్ జులై నెల లోపు పూర్తి చేసి నాటిన మొక్కల వివరాలు అన్ని కూడా వెబ్సైట్లో లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఇంటింటికీ చెట్లు పంపిణీ చేసి వివరాలు రిజిస్టర్లో లో నమోదు చేయాలని సూచించారు ఎంపీవో శేషు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు అందరూ కూడా గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పాత ఇల్లు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు భవనాలను గుర్తించి అందులో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ రాజు, అంగన్వాడీ సూపర్వైజర్స్ ఆర్డబ్ల్యుసి ఏఈ అరుణ్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు .



## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



గీసుగొండ జులై 23 మేజర్ న్యూస్ (సూర్య)ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి,ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.సత్యనారాయణ అన్నారు.బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల తక్షణ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి గీసుగొండ మండల తహసిల్దార్ ఎం.డి రియాజుద్దీన్ ద్వారా వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని,వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని,కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. .కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్.రవీందర్,జిల్లా కార్యదర్శిలు సూరయ్య, సాంబయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాసచారి,ప్రధాన కార్యదర్శి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిలో ఎమ్ఆర్ఐ సిటీ స్కానింగ్ ఏర్పాటు చేయాలి

**ఆయుష్ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలి**

**వైద్య విద్యార్థులకు ట్రాన్స్ పోర్ట్ హాస్టల్ వసతి కల్పించాలి**

**అపరిశుభ్రంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

**వైద్య కళాశాల ఆయుష్ జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శించిన మాజీ ఎమ్మెల్యే**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం జూలై 23 మేజర్ న్యూస్: జిల్లా ఆస్పత్రిలో ఎమ్ ఆర్ ఐ ,సిటీ స్కానింగ్ ఏర్పాటు చేయాలని ఆయుష్ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని వైద్య విద్యార్థులకు ట్రాన్స్ పోర్ట్ హాస్టల్ వసతి కల్పించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆయన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ఆయుష్ ఆసుపత్రి, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ల సహకారంతో భూపాలపల్లికి మెడికల్ కాలేజీ మంజూరు చేయించి, తరగతులను ప్రాంభించుకోవడం జరిగిందని. ఇప్పటికే 3వ అకాడమీక్ ఇయర్ క్లాస్ లు కూడా జరుగుతున్నాయని ప్రధానంగా అన్ని డిపార్ట్మెంట్ల ప్రొఫెసర్ల కొరత ఉందని అన్నారు.తక్షణమే ప్రభుత్వం ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లను, నాన్ టీచింగ్ సిబ్బంది ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా విద్యార్థులు తన దృష్టి కి పలు సమస్యలను తెచ్చారని హాస్టల్ వసతి రవాణా వసతి (బస్సు) కావాలని కోరారని తక్షణమే ఏసీ బస్సులను కొనుగోలు చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అదే విధంగా త్వరతగతిన హాస్టల్ బిల్డింగ్ మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అందుకు డి ఎం ఎఫ్ టి నిధులు ఉపయోగించాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. అనంతరం ఆయుష్ హాస్పిటల్ సందర్శించి ఇటీవల రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఆయుష్ ఆసుపత్రి ప్రారంభించి నెలలు గడుస్తున్నా నేటికి వైద్య సేవలు అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరం అని ఏద్దేవా చేశారు.ఏదీ ఏమైనా వెంటనే ఆయుష్ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని అందుకు కావలిసిన టెక్నీకల్, నాన్ టెక్నీకల్ సిబ్బంది పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు ఆస్పత్రిలో శుభ్రత లేదని మొత్తం నీళ్ల చెత్తతో హాస్పిటల్ లోపల ఆవరణలో అపరిశుభ్రంగా ఉందని అదే విధంగా పేషెంట్లకి టైం ప్రకారం,మెనూ ప్రకారం భోజనం ఇవ్వడం లేదని మా దృష్టికి వచ్చిందన్నారు చిన్న పిల్లల వార్డులో వెంటిలేటర్ సి.టీ స్కానింగ్, ఎం ఆర్ ఐ స్కానింగ్ లను జిల్లా డి ఎం ఎఫ్ టి నిధుల నుండి మంజూరు చేసి వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని వైద్య ఆరోగ్యం శాఖ మంత్రి ని జిల్లా కలెక్టర్ ను కోరారు. అదే విధంగా ఇక్కడ శానిటేషన్ కాంట్రాక్టర్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నారు.









# వసతి గృహాలను సందర్శించిన ప్రత్యేక అధికారులు

## కలెక్టర్ దృష్టికి వసతి గృహాల సమస్యలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 23 మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వసతి గృహాలను ప్రత్యేక అధికారులు బుధవారం సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయనున్నారు. విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి, హాస్టల్ శుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు హాస్టల్ వంటగదులు, భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు, హాజరు పట్టికలు, మరుగుదొడ్లు, మంచినీటి పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన మార్పులు, మెరుగుదలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నారు.ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా, ఆరోగ్యంగా, శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.





# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్**

కన్నాయిగూడెం, జులై 23(మేజర్ న్యూస్ సూర్య ): రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తం ఉండాలని కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ అన్నారు. బుధవారం రోజున ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అవసరం ఉంటే తప్పా ఎవరూ కూడా బయట రావొద్దని, కరెంటు స్తంభాలు పక్కన ఉన్న తీగలను ముట్టుకోవద్దని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా వరదలు వచ్చే అవకాశం ఉన్నందు వలన లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు తమ ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. అనవసరం ఎవరు కూడా వాగులు దాటవద్దని హెచ్చరించారు. కన్నాయిగూడెం మండలం లో పోలీస్ శాఖ 24గంటలు అప్రమత్తం ఉన్నారని ఎవరికి అయిన అత్యవసర పరిస్థితి ఎదురయితే ఎస్ఐ వెంకటేష్ 8712670089 నెంబర్ మరియు కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670139 ను సహాయం కొరకు సంప్రదించగలరని తెలిపారు.

# ఏటూర్ నాగారం డివిజన్ వ్యాప్తంగా విద్య సంస్థల బంధు విజయవంతం




### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీమార్స్మెంట్ విడుదల చేయాలి
### ఆశ్రమ పాఠశాలలోనే పెండింగ్లో ఉన్న బిల్స్ విడుదల చేయాలి
### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి

ఏటూరు నాగారం జులై 23 మేజర్ న్యూస్ సూర్య: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బట్ట స్వామి అధ్యక్షతన మండల వ్యాప్తంగా బంద్ నిర్వహించడం జరిగింది ...ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా బుధవారం రోజున ఏటూర్ నాగారం డివిజన్ వ్యాప్తంగా బంద్ ప్రకటించడం జరిగింది పాఠశాలలు గడిసి దాదాపు 40 రోజులు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, తరగతి గదిలో వర్షం పడినప్పుడు చెమ్మ దిగటం దాంతోపాటు తరగతి గదిలో ఫ్యాన్లు లేక పోవటం అదేవిధంగా పెండింగ్లోన స్కాలర్షిప్ ఫీజు రీమార్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8500 కోట్ల రాక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు మార్గమధ్యలోని ఆగిపోతున్నాయి అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని వారి డిమాండ్ చేశారు దాంతోపాటు ఖాళీగా ఉన్న డీఈఓ ఎంఈఓ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ఎస్సీ బీసీ విద్యార్థులకు కళాశాల మంజూరు




చేయాలని అదేవిధంగా కళాశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్, బట్ట స్వామి, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, మండల నాయకులు రాకేష్ ,వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి




### యూఎస్పీసి నేతలు చాప బాబు దొర, రెడ్డి వాసుదేవ రెడ్డి

గోవిందరావుపేట, జూలై 23 (మేజర్ న్యూస్ సూర్య) : ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం యు ఎస్ పిఎస్సి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు డిప్యూటీ తాసిల్దార్ అనీజ్ ఫాతిమాకి వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి దశలవారి కార్యక్రమంలో భాగంగా బుధవారం యుఎస్పిసి ములుగు జిల్లా నాయకులు చాప బాబు దొర, రెడ్డి వాసుదేవ రెడ్డి, అట్కర్ సమ్మయ్య ల ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల టైం టేబుల్ మార్పు చేయడంతో పాటు కేజీబీవీ మోడల్ పాఠశాల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు కొర్ర రఘురాం, యాప కన్నయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి.. సహాయానికి పసర పోలీస్ సిద్ధం

### భారీ వర్షాల కారణంగా పస్రా పోలీస్ ప్రత్యేక బృందాల ఏర్పాటు



గోవిందరావుపేట, జులై 23 (మేజర్ న్యూస్ సూర్య): భారీ వర్షాల వల్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదీ అత్యవసర సహాయానికి పసర పోలీసులు సిద్ధంగా ఉంటారని పసరా ఎస్సై హత్య కమలాకర్ సూచించారు. మండలంలోని ప్రజలకు, రైతులకు మా పోలీసు వారి నుండి సూచన చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున, అవసరముంటే మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలని, కరెంటు స్తంభాలు పక్కన ఉన్న తీగలును మరియు ఐరన్ తీగలు పొరపాటున ముట్టుకోవద్దని సూచించారు. తీవ్ర వర్షాలు కారణంగా ఎవరు అయినా పాత ఇంట్లో నివసిస్తుంటే ఈ వర్షానికి నాని కూలెందుకు అవకాశం ఉన్నందున అట్టి ఇళ్లను ఖాళీ చేయాలన్నారు. తీవ్రమైన వర్షం వలన వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అట్టి ప్రాంతాల్ని ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకి వచ్చి ఉండాలని అనవసరంగా వాగులుని దాటవద్దు ఎక్కడైనా రోడ్ల మీదకి నాళాలు పొంగి ప్రవహిస్తుంటే దాని పైనుండి ఎవరు దాటవద్దు అలాగే అలా ప్రవహిస్తున్న నాళాల గురించి, అత్యవసరం ఐతే పస్రా పోలీస్ వారి ప్రత్యేక బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నవారు అత్యవసర సమయంలో 8712670085, 8712670086 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు



వర్ధన్నపేట జూలై 23 మేజర్ న్యూస్ సూర్య. వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన చానా సాంబయ్య బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ వెళ్లి అక్కడి మార్కెట్లో పనిచేసుకుంటూ అక్కడే కుటుంబాన్ని పోషించేవాడు. ఆర్థిక పరిస్థితులు బాగా లేక గతవారం హైదరాబాదులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది తెలిసిన మిత్రులు 2009-10 పదవ తరగతి బ్యాచ్ ఆ కుటుంబానికి రూ. 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



వాజేడు జూలై 23 మేజర్ న్యూస్ సూర్య ;వాజేడు మండలంలోని గొల్లగూడెం గ్రామ శివారు ప్రాంతంలో 163వ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయి యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పేరూరు గ్రామానికి చెందిన తోటపల్లి వేణు 20 సం. తండ్రి ఎల్లయ్య తన తమ్ముడు భద్రాచలం నుండి వస్తున్న నేపద్యంలో ఎదురుగా వెళ్లి తీసుకురావడానికి వెళ్తున్న సమయంలో ఒకసారి పిడుగు మెరుపు రావడంతో ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలియజేశారు . ఏమైనాప్పటికీ కళ్ళ ఎదుట ఉన్న కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ గోరుణ విలపిస్తున్నారు.

# స్థానిక సమరంలో అన్ని స్థానాల్లో పోటీకి సన్నద్ధం కావాలి

## బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్



**పాలకుర్తి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండలం అంటేనే చైతన్యం కలిగిన గడ్డ ఇక్కడ యువత పోరాటంలో ఇప్పటికీ ముందు ఉంటానని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ నందు బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి సౌడ రమేష్ మాట్లాడుతూ బిజెపి నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటుంది అన్నారు. మోడీ గారు దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారు బిజెపి ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. పాలకుర్తి మండలం లోని ప్రతి వార్డ్ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ అన్ని స్థానల్లో బిజెపి పోటీ చేస్తుంది అన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త పని చేయాలి అన్నారు. ప్రజా సమస్యలపైన పోరాటం లో బిజెపి ముందు ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సృజన్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, తాజా మాజీ ఎంపీటీసీలు కొడిశాల యాదగిరి, అనుముల ఎల్లయ్య, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, మండల ఉపాధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, శ్రీనివాస్, పూజారి మహేష్ గౌడ్, లకవత్ రవి, నునవత్ శంకర్, తండా వినయ్, చిక్కుడు అశోక్, శ్రీను, ప్రవీణ్, పిట్టల సైదులు, రాజు నాయక్, ఉపల్లయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం ఎంతకైనా పోతాం

## పాలకుర్తిలో బి ఆర్ యస్ వి ఆధ్వర్యంలో హక్కుల హోరు





**పాలకుర్తి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)**
తెలంగాణ జలహక్కుల కోసం సాగుతున్న "బనకచర్ల నీటి హక్కుల కోసం జంగ్" ఉద్యమంలో భాగంగా, పాలకుర్తి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల వసతి గృహాల్లో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు బనకచర్ల నీటి వివాదం, ఆంధ్రప్రదేశ్ ఒప్పందాల ఉల్లంఘన, గోదావరిలో తెలంగాణ హక్కుపై సాగుతున్న అన్యాయం గురించి ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, వివరించారు. "బనకచర్ల ద్రోహాన్ని బద్దలుకొదాం తెలంగాణ వాటాను కాపాడుకుందాం" అనే నినాదాలు విద్యార్థుల్లో ఉత్సాహం నింపాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకులు పోశాల పవన్ గౌడ్, దేవరుప్పుల మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు పందేన బోయిన మధు ముదిరాజు, మహేందర్ నాయక్, శ్రవణ్ ముదిరాజ్, ఆంజనేయులు నాయక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

# మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారుడు బహుజన మేధావి ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన ఇంటికి వెళ్లి వఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని మరియు సమాజంలో అట్టడుగు వర్గాల హక్కుల వికాసం కోసం ఆయన సాగించిన కృషిని కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే గౌరవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీటీసీ చెరిపల్లి విజయ్ కుమార్, బి ఆర్ యస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులి ఐలోని, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుగ్గిళ్ల యాకయ్య, చేరాలు మండల, గ్రామ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల



**తరిగొప్పుల జూలై 23 మేజర్ న్యూస్ సూర్య**
తరిగొప్పుల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాను నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్నాయని అన్నారు , నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఆవాస్ యోజన కింద నిధులు ఇస్తే జనగామ నియోజకవర్గంలో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ,కాంగ్రెస్ కార్యకర్తలకు ఇల్లు కేటాయించడం బాధాకరం సొమ్ము కేంద్రాన్ని సోకు రాష్ట్రానిది అన్నారు రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో తరిగొప్పుల మండలంలో జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి అవాచాటాలని అందుకు బూత్ అధ్యక్షులు మండల నాయకులు కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలకు సన్నద్ధం కావాలని మార్గ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి మండల ప్రధాన పబ్బోజు రామ్ బ్రహ్మచారి, కొన్నే రాజు , మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడవత్ రాజు నాయక్ , యువ మోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు , బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్, భూక్య శ్రీకాంత్ నాయక్, గుగులోత్ ప్రవీణ్ నాయక్, వడ్లూరి రాజశేఖర్ , అరవింద్, అనిల్ ,సాగర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ హాస్టల్ను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు



**తరిగొప్పుల జూలై 23 మేజర్ న్యూస్ సూర్య**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రోజున తాహసిల్దార్ మైపాల్ రెడ్డి మరియు నాయబ్ తహసిల్దార్ మందారపు రామారావు హాస్టల్ లోని వంట గదులను తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల రెవెన్యూ అధికారులు ఎమ్మార్ఐ ఆంధ్రయ్య పాల్గొన్నారు.

# యూరియా అందుబాటులో ఉండాలి

**తరిగొప్పుల జూలై 23 మేజర్ న్యూస్ సూర్య**
తరిగొప్పుల మండలంలోని రైతులందరికీ యూరియా అందుబాటులో ఉండాలని ఫర్టిలైజర్ షాపులకు రెవెన్యూ అధికారులతో పాటు వ్యవసాధికారులు హెచ్చరించారు కలెక్టర్ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ షాపులలో యూరియా అందుబాటులో ఉండాలనీ ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని లేనిచో షాపు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు రిజిస్టర్ స్టాక్ ను పరిశీలించారు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మైపాల్ రెడ్డి నాయబ్ తహసిల్దార్ రామారావు ఏవో మనోహిత్ ఏఈఓ ప్రవళిక ఆర్ ఐ ఆంధ్రయ పాల్గొన్నారు.



## అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా

# కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

- ◆స్టేషన్ ఘన్పూర్ రిజర్వాయర్ నుండి సాగునీరు విడుదల
- ◆పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- ◆ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతన్నలు



**దేవరుప్పుల జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య):** అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్పూర్ రిజర్వాయర్ ప్రధాన కాలువ ద్వారా పాలకుర్తి నియోజకవర్గానికి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి సాగునీటిని విడుదల చేసిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్ లు నింపి రైతుల పంట పొలాలు పచ్చగా ఉండేలా కృషి చేయడమే లక్ష్యమని అన్నారు. సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రిజర్వాయర్ నుండి రైతుల సాగు కోసం నీటిని విడుదల చేసినందుకు రైతన్నలు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ డైరీ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కొడకండ్ల మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ జిల్లా నాయకులు డాక్టర్ సోమేశ్వర్ సుధీర్ రెడ్డి బీసీ మైనారిటీ ఎస్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ మహ్మద్ రసూల్ భూక్య సజ్జన్ నాయక్ ఇనుముల నాగరాజు నాయకులు బోనగిరి యాకస్వామి మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ హుస్సేన్ కాడబోయిన వెంకన్న వంగ దశరథ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ గుగులోతు నరేందర్ చింత నిఖిల్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డా. బి. రవి రాథోడ్.



**కొత్తగూడ జూలై 23 (మేజర్ న్యూస్ (సూర్య)** ఏజెన్సీ ప్రాంతం లోని కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సందర్శించి హాజర్ పట్టికను, రికార్డు లను పరిశీలించి వైద్యాధికారులకు, సిబ్బంధికి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా,నమోధవుతున్నందున ఈ నెలలో కాన్పు కు వున్నవారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఒకవేళ హై రిస్క్ గా వున్న గర్భిణీ స్త్రీలను అన్నీ వసతులు వున్న ప్రభుత్వ వైద్యశాలలకు ముందుగానే తరలించాలని ఆయన తెలిపారు.ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, మురికి కాల్వలలో, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ వుండకుండా చూసుకోవడం పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ లను, మలేరియా, డెంగ్యూ సంభంధిత ఆర్డిటి కిట్ల నిల్వలను సరిచూసుకోవాలని, లేనట్లైతే జిల్లాఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిల్వలను సమకూర్చుకోవాలని అన్నారు. కొత్తగూడ మండలం లోని విద్యార్థులు వుండే వసతి గృహాలు, విద్యాలయాలలో వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అందించాలని, అట్టి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యలయంలో అందించాలని తెలిపారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, చికిత్స, ఔషధాల పంపిణీ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ శివ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**భీమదేవరపల్లి, జూలై 23(మేజర్ న్యూస్ సూర్య):** సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్పీసీ) రాష్ట్ర కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర నాయకులు అటుకుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో రాజేష్ కు వినతి పత్రం అందించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో మూడు దశల పోరాటానికి పిలుపునిచ్చామన్నారు. మొదటి దశలో భాగంగా మండల కేంద్రంలోని ఎమ్మార్వో కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 23న హైదరాబాదులో పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏ లు, పిఆర్సి, ఆర్థిక బిల్లులను వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల రాజేందర్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు దాసరి రవీందర్, ప్రధాన కార్యదర్శి మాడుగుల నవీన్ కుమార్, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొమురయ్య, నాయకులు ప్రదీప్ కుమార్, రాజు, శ్రీకాంత్, స్టాలిన్, అశోక్, లక్ష్మణ్, మోహన్, రఘు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం తొర్రూర్ గ్రామానికి చెందిన పసులాది సోమయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పిభాధిత కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చిదురాల శ్రీనివాస్ (గడ్డం)టీచర్ కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ఇరుగు నరసింహ మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "స్థానిక"ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**భీమదేవరపల్లి, జూలై 23(మేజర్ న్యూస్ సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూరులో మండల సంస్థ గత ఎన్నికల సమావేశాన్ని మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11 ఏండ్ల పాలనలో ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. భీమదేవరపల్లి మండలంలో కేంద్రమంత్రి బండి సంజయ్ సహకారంతో రూ.60 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. త్వరలో విద్యార్థులకు 20వేల సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయలేని పనులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ప్రజలు గుడ్డిగా నమ్మి అధికారాన్ని కట్టబెట్టారని అన్నారు. ప్రజలు విసిగిపోయి భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో గెలుపు దిశగా కార్యకర్తలందరూ పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మాచర్ల కుమారస్వామి, గుండెల్లి సదానందం, అంబిర్ కవిత, భద్రయ్య, మారుపాటి అశోక్ రెడ్డి, పెద్ది సూర్యప్రకాష్, కనకయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వాగులో గల్లంతు.

**కొత్త గూడ, జూలై 23 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండలం లో గత రెండు రోజులుగా ఏడ తెరపి కురుస్తున్న భారీవర్షాలకు కొత్తగూడ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న రాళ్ళ తిట్టే వాగు పొంగి పొర్లుతుండడంతో బూరుగు గుంపు కి చెందిన ఆగబోయిన నరేష్ (30)అనే వ్యక్తి చేపల కోసం వేటకు వెళ్లి వాగులో జారీ పడి గల్లంతు అయినట్లు గ్రామస్థులు తెలిపారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ తిరుపతి రావు, సీఐ సూర్య ప్రకాష్, ఎస్ ఐ రవికుమార్, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ రోజారాణి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.



# ప్రమాద భరితంగా చెరువు కట్టలు

- చెరువులలో అక్రమంగా మట్టి తవ్వకాలు
- జెసిబి లతో తవ్విన బొందలలో పడి మరణిస్తే బాధ్యులు ఎవరు



**నడి కూడ జులై 23 మేజర్ న్యూస్ సూర్య**

రైతులకు జీవనాడిఐ పంటలు పండించుకునేందుకు అవసరమైన చెరువు కట్టలు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రమాదపద్ధంగా మారాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అయినప్పటికీ ఆశించిన స్థాయిలో మండలంలో వర్షాలు కులవకపోవడంతో చెరువులలో నీరు లేక ఎండిపోయి ఉన్నాయి. గతంలో భారీ వర్షాల మూలంగా తెగిన చెరువు కట్టలను పూర్తిస్థాయిలో మరమత్తు చేయకపోవడం నామమాత్రంగా చేసిన పనులతో పటిష్టంగా లేకుండా ఉన్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పనులు వాణిజ్య ఇతర అవసరాల కోసం చెరువులలో అక్రమంగా మొరము తీయడం బొందలుగా ఏర్పడడం అందుకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేస్తూ అధికారులు ప్రజా ప్రతినిధులు హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం వివిధ అవసరాల నిమిత్తం ఆ ప్రాంతం నుండి వెళ్లేవారు ప్రమాదం జరిగి చనిపోతే బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. జెసిబి ల తోటి తవ్వడం చెరువు కట్ట వద్ద ఉండే ఒండ్రు మట్టిని సైతం తొలగించడంతో ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల వచ్చే భారీ నీరు చెరువు కట్టల వరకు వచ్చే అవకాశం ఉందని రైతులకు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలో గల చెరువు కట్టల నాణ్యత ప్రమాణాలపై దృష్టి సారించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



మండలంలో ఇప్పటివరకు కరువు పరిస్థితులు నెలకొన్నాయని వస్తున్న కొద్దిపాటి చెరువులకు వచ్చే నీరు కట్టలు తెగిపోతే తాము పంటలు ఎలా సాగు చేసుకో వాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.

## విద్యారంగంలో ఉపాధ్యాయుల

# సమస్యలను పరిష్కరించాలి

- పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండేలా చూడాలి.
- బడి ఈడు పిల్లలు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలి.
- పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి.
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి. ఆధ్వర్యంలో....
- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజన్ ప్రసాదరావు.

**సంగెం, జులై 23 (మేజర్ న్యూస్ సూర్య )**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా విద్యారంగంలో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ వరంగల్ జిల్లా సంఘం సంగెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దారు రాజ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి బాధ్యులు టీ.ఎస్. యు.టి.ఎఫ్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజన్ ప్రసాద రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టి, బడి ఈడు పిల్లలు ప్రైవేటుకు స్కూళ్లకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనర్ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలతో పాటు జి.హెచ్.ఎం, ఎస్.ఎ, పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులకు షెడ్యూల్ ను విడుదల చేయాలని, 5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఇ హెచ్ ఎస్) మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను, కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి బాధ్యులు రెడ్డి ప్రవీణ్ కుమార్, శివ ప్రసాద్, ఎన్ . కుమారస్వామి, వి. కోర్నేలు ,శ్యాం ప్రసాద్, రాజు, ఎండీ.సాబీర్, టి.రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కొన్నిఏండ్ల సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**గ్రామశాఖఅధ్యక్షుడు జాటోతు వీరన్న నాయక్**

**నెల్లికుదురు జులై23మేజర్ న్యూస్(సూర్య)**

కాంగ్రెస్ ప్రభుత్వంమాటఇస్తేమడమతప్పనివిధంగా పేదవాడిసొంత ఇంటి కలనునెరవేర్చిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,లంబడా హక్కులపోరాటసమితి మండల అధ్యక్షులు జాటోత్ వీరన్న నాయక్ అన్నారు. బుధవారంమండలంలోని బోటిమీదతండాకి చెందిన జాటోతు సునీత చిన్నవీరన్నఇందిరమ్మఇండ్ల మంజూరులోభాగంగామంజూరైన నెలలోపే బేస్మెంట్ వరకు పూర్తిచేసి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల చెక్కునుఅందుకున్నా సందర్భంగా. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాటోతువీరన్న నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సహకారాలతో తండాల అభివృద్ధిగాచెందుతూపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని,అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ ఎన్ని ఆటుపోట్లుఎదురైనప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలనురద్దు చేయకుండా ప్రజలకు అందించడంలోముందుంటున్నారు అని అన్నారు.ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని కాపాడుకుంటూ ప్రజా సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు.



## పార్థివ దేహానికి నివాళులర్పించిన వేములపల్లి ప్రకాష్ రావు

**నర్సంపేట జులై 23 మేజర్(న్యూస్) సూర్య**



వరంగల్ జిల్లా ఖానాపూరం మండల్ బుధరావుపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకీ చెందిన కార్యకర్త, ఎస్ కే జానీ మియా మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటూ వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, , బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య ,గ్రామ మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ , మాజీ ఎంపీటీసీ ఎస్ కే మౌలానా, సుధ గాని మురళి,ఎస్ కే లతీఫ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,వారి కుటుంబాన్ని ఓదార్చుడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఐవైసీ కి 20 శాతం సీట్లు కేటాయించాలి

**కమలాపూర్ జులై 23 మేజర్ న్యూస్ సూర్య :-**

వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను బుధవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డితో కలిసి కమలాపూర్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామాల్లో యువజన కాంగ్రెస్ నేతలను ఎన్నో ఇబ్బందుల గురిచేసి, కేసులు కూడా నమోదు చేసిందని అయినా బెదరకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి కి శివ చరణ్ రెడ్డి వివరించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషిచేసిన అర్హత గల యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి సీట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పిస్తామని వారు హామీ ఇచ్చినట్లు దూడ శ్రీకాంత్ తెలిపారు. కమలాపూర్ మండలంలో శాసనసభ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన యువజన కాంగ్రెస్ నాయకులు రిజర్వేషన్లు అనుకూలిస్తే పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించారు.



# విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుంది

**దాత నీలారాపు వెంకన్న యాదవ్**

**దేవరుప్పుల జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగరాజుపల్లి ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన దాత నీలారపు వెంకన్న యాదవ్ 55 మంది విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీలారపు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే పేద విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకున్నట్లయితే పాఠ్యాంశాలని త్వరగా నేర్చుకోగలరని విద్యార్థులు దాతలు అందించిన సహకారంతో పాఠ్యాంశాలను ఆకలింపు చేసుకుని మంచి ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని



ప్రైవేటు బడి విద్యార్థుల కంటే ప్రభుత్వ బడి విద్యార్థులే అన్ని రంగాలలో ముందుంటారని కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ధాత నీలారపు వెంకన్న యాదవ్ సామాజిక సేవాగుణం కలవాలని పాఠశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంసాని ఉపేందర్ రెడ్డి రాజమల్లు పాఠశాల ఉపాధ్యాయులు మాధవి చైతన్య సునీత శ్రావణి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశాల తుది విడత వెబ్ కౌన్సిలింగ్ ప్రారంభం..

**పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్..**

**కేసముద్రం, జూలై 23:** తెలంగాణ సాంకేతిక విద్యా శాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం టీజీ పాలీసెట్ -2025 డిప్లొమా కోర్సుల తుది విడత వెబ్ కౌన్సిలింగ్ జూలై 24, 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగా హెల్ప్ లైన్ సెంటర్లలో ప్రారంభమ వుతుండని వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ..పాలిటెక్నిక్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో ప్రవేశాల కోసం,ఈ తుది విడతలో పాల్గొనడానికి అభ్యర్థులు సన్నద్ధమవ్వాలని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు కూడా తమకు బెటర్ మెంట్ అవసరమైతే తిరిగి ఆప్షన్లు ఇవ్వ వచ్చునని, అలాగే మొదటి విడతలో సీటు పొందని అభ్యర్థులు కూడా ఈ తుది విడతలో అవకాశాన్ని విని యోగించుకోవచ్చుని, అయితే మొదటి విడతలో కౌన్సిలింగ్‌కు హాజరు కాకపోయిన అభ్యర్థులు, తుది విడతకు కొత్తగా స్లాట్ బుక్ చేసుకుని ధృవ పత్రాల పరిశీలనకు హాజరుకావలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టీజీ పాలీసెట్ హెల్ప్ లైన్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ కేంద్రంలో ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లు పూర్తయ్యాయని, అభ్యర్థులు సకాలంలో అవసరమైన ధృవపత్రాల తో హాజరై ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ సూచించారు.

***తుది విడత కౌన్సిలింగ్ ముఖ్య తేదీలు:***

ప్రాథమిక సమాచారం నమోదు, ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ ,జూలై 23, 2025(మొదటి విడతలో పాల్గొననివారు మాత్రమే),సర్టిఫికెట్ వెరిఫికేషన్ (స్లాట్ బుక్ చేసిన అభ్యర్థులకు), జూలై 24, 2025,ఆప్షన్ల ఎంపిక (మొదటి విడత సీటు పొందినవారూ, పొందనివారూ) జూలై 24 నుండి 25, 2025 వరకు,ఆప్షన్ల ఫ్రీజింగ్ (చివరి తేది) జూలై 25, 2025, తాత్కాలిక సీటు కేటా యింపు జూలై 28, 2025లోపు,ఫీజు చెల్లింపు అండ్ వెబ్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూలై 28 నుండి 29, 2025 వరకు,కాలేజీల్లో హాజరు నమోదు జూలై 28 నుండి 30, 2025,జాయినింగ్ వివరాల అప్డేట్ చివరి తేది జూలై 31, 2025 వరకు ఉంటుందని తెలిపారు. అకాడమిక్ సెషన్ ప్రారంభం జూలై 28, 2025 ప్రారంభం అవుతుం దని, ఒరియంటేషన్ క్లాసులు జూలై 28 నుండి 30, 2025 ఉంటాయని తెలిపారు.

**ముఖ్య సూచనలు:**

తుది విడత సీటు కేటాయింపు అనంతరం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం తప్పనిసరి. ఫీజు చెల్లించి వెబ్ సెల్ఫ్ రిపోర్ట్ చేసిన అభ్యర్థుల సీటు మాత్రమే స్థిరంగా పరిగణించ బడుతుంది.

***ఇంటర్నల్ స్లైడింగ్.***

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తుది విడతలో సీటు పొందిన విద్యార్థులకు ఇంటర్నల్ స్లైడింగ్ ద్వారా అదే కళాశాలలో ఇతర బ్రాంచ్‌కు మారేందుకు అవకాశం కూడ ఇంటర్నెట్ స్లయిడింగ్ ద్వార ఉంటుందని,వెబ్ ఆప్షన్ల ఎంపిక 02-08-2025 నుండి 03-08-2025 వరకు,స్లయిడింగ్ సీటు కేటాయింపు 05-08-2025 కల్ల జరుగుతుందని,బ్రాంచ్ మారిన విద్యార్థులు వారి కొత్త బ్రాంచ్ లో రిపోర్టింగ్ 06-08-2025 వరకు చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.

**స్పాట్ అడ్మిషన్స్**

ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలలో మిగిలిన ఖాళీలను నింపేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించ బడతాయని,స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ 05-08-2025 నుండి ప్రారంభమవుతుందని, ఈ ప్రక్రియ 11-08-2025 కల్ల ముగు స్తుందని, దీనికి సంబంధించిన మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాలు, ఖాళీల సమాచారం త్వరలో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని,మరింత సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలని ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.





## ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**డోర్నకల్ జూలై 23: మేజర్ న్యూస్ (సూర్య)** ఉపాధ్యాయ సమస్యల వెంటనేపరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సోమనబోయిన.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డోర్నకల్ మండల కేంద్రంలో రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం స్థానిక డోర్నకల్ తాహసిల్దార్ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల శాఖ తరపున వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చినహామీలు నేరవేర్చడంలో విఫల మైందని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం ద్దట్లు ఆయన తెలిపారు. ఆగస్టు1న జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమం నిర్వహించి అప్పటికి కుడా ప్రభుత్వం స్పందించనట్లయితే ఆగస్టు23న మహాధర్నకు పిలుపునిస్తున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగస్తుల పెండి ంగ్ బిల్లులు ఇంతవరకు చెల్లించలేదని ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని పిఆర్సి గడు వుతీరి ఏళ్లు గడిచినా ఇప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ప్రభుత్వం ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అదేవిధంగా కేజీబీవీ మోడల్ స్కూల్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ఇప్పటికీ ప్రభుత్వానికి ఎన్నోమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని దశలవారి పోరాటాలకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్, సాహెబలి, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాద్,అమీనా సీతారాములు,సురేందర్ రాములు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

**భీమదేవరపల్లి, జూలై 23(మేజర్ న్యూస్ సూర్య):**



విద్యార్థులు క్రమ శిక్షణతో చదు వుకొని, భవి ష్యత్తులో ఉన్నత స్థాయికి చేరు కోవాలని బిజెపి హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి ఆకాం క్షించారు. బుధవారం మండలంలోని మాణిక్యాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు. ఇందులో హెచ్ఎం మంజుల శ్రీనివాస్,బిజెపి నాయకులు తీగల రాజు,శ్యామ్,ఐలయ్య, అర్జున్, గణేష్, కార్తీక్, భద్రయ్య, రజినీకాంత్, తిరుపతి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు ఉన్నారు.

## గంజాయి తరలింపులో ఏడుగురు అరెస్ట్

**నెల్లికుదురుజూలై 23 మేజర్ న్యూస్(సూర్య)** గతంలో జైలు పరిచయంతో అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు అరికట్టడంలోపోలీసురక్షణవ్యవస్థమెరుపు వేగంతో వ్యవహరిస్తుందని గణేష్ అన్నారు. బుధవారం మండలంలోని దుర్గభవాని తండాక్రాస్ రోడ్ వద్ద రమేష్ బాబు ఆధ్వర్యంలోవాహన తనిఖీ నిర్వహిస్తూ25 కేజీల గంజాయిని పట్టుకున్నారు. అనంతరంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ గణేష్ మాట్లాడుతూవాహనతనిఖీ చేస్తుండగా అనుమానా స్పదంగాఉన్నఆటో,ఎర్టిగా కారును తనిఖీ చేయగా ఆటోలోనాలుగు కేజీల 100 గ్రాములు,కారులో21కేజీలరెండు గంజాయి సుమారు12 లక్షల 55 వేల విలువ చేసేగంజాయి పట్టుబడింది అని అన్నారు. ఒడిస్సా నుండి హైదరాబాద్ కి రెండు గంజాయి తరలించే క్రమంలో పట్టుపడ్డారని తెలిపారు. అక్రమ వ్యాపారాలు ఎవరు చేసిన చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలను సీజ్ చేసివారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



# పేద ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్
- అర్హులకు 17 87 కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**గూడూరు జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)**

పేద ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ లబ్ధిదారులకు 1787 నూతన రేషన్ కార్డు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూగత 11ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. గూడూరు మండలంలో 1వేల787 మంది కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 2వేల 776 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని ఇంకా రేషన్ కార్డు రాని వారు మీ సేవా ద్వారా కానీ, తహసీల్దార్ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. విమర్శలు చేసే ముందు ఆలోచించాలని

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, తలకు మించిన అప్పుల భారం ఉన్నా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని మనమే కాపాడుకోవాలని గతంలో ఎన్నడూ లేని, ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలోనే వినూత్నంగా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేద ప్రజల ఆకలి తీర్చిన ఏకైక ప్రభుత్వం కూడా కాంగ్రెస్ మాత్రమేనని కొనియాడారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ 21కోట్ల పంట రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్ అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా సంక్షేమ పథకాల అమలుకు కొత్త బాష్యం చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ భవాని, ఎంపీడీవో కుమారస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ చంటి స్వామి, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం

**దేవరుప్పుల జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బీసి బాలుర వసతి గృహంలో బుధవారం వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించి, జ్వరపీడితుల గుర్తించి మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటలక్ష్మి వార్డెన్ నీరజ సూపర్వైజర్ సంపూర్ణ ఏఎన్ఎం వసంత కోమల ఆశా వర్కర్లు జ్యోతి అనిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని కాజ్ వేలను పరిశీలించిన ఆర్డీవోగణేష్

**నెల్లికుదురుజూలై 23 మేజర్ న్యూస్(సూర్య)**



గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న,భారీగా రాబోతున్న వర్షాలనుదృష్టిలో పెట్టుకొనిమండలం లోని ఆలేరు రాజుల కొత్తపల్లి గ్రామాలలోని కాజ్ వేలను తొర్రూరు ఆర్డీవో బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగతంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు తెగిపోయి గ్రామాలు అస్తవ్యస్తమయ్యాయనిఅలాంటి పరిస్థితులు పునరుద్ధరణ కాకూడదని తక్షణ చర్యలతో పాటు,శాశ్వత పరిష్కారానికి సూచనలు చేశామని తెలిపారు.వారి వెంట తహసిల్దార్ చందా నరేష్,ఎంపీడీవో సింగరపు కుమార్,ఆర్ ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకారం అందించిన కిసాన్ పరివార్ సంస్థ

**నెల్లికుదురు జూలై 23 మేజర్ న్యూస్(సూర్య)**



అతి పురాతనమైన శివాలయం ఆలయఅభివృద్ధికి కిసాన్ పరివార్ సంస్థ భారీగా చేయూత అందించిందని ఆలయ అర్చకులు తెలిపారు.బుధవారం మండలకేంద్రంలోనిశివాలయ అభివృద్ధి పునరుద్ధరణ కోసంకిసాన్ పరివార్ సంస్థ వ్యవస్థాపక అధినేత భూపాల్ నాయక్ మహా న్యూస్ బ్యూరోచీఫ్ మస్కపురి సుధాకర్ సహకారంతో రెండు లక్షల రూపాయల వారి విరా ళాన్ని ఆలయ అర్చకులు వెలకూచి చంద్రప్రకాష్ శర్మ,వెంకటేష్ శర్మలకు అందించారు. గ్రామస్తులతరఫున ఆలయ అర్చకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులి ప్రసాద్, వెన్నంభాస్కర్, గొట్టిముక్కుల లక్ష్మణ్,వెలకూచి రమేష్ శర్మ, వెన్నకుల శ్రీనివాస్,బచ్చు నాగేశ్వర్ రావు,భాస్కర్, కొమురవెల్లి సంతోష్, రాధాకృష్ణ,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి దుంకుతున్న బయ్యారం పెద్ద చెరువు.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 23.**

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో కాకతీయులనాటి బయ్యారం పెద్ద చెరువు బుధవారం మత్తడి దుంకుతుంది.గత రెండు రోజులుగా ఏజేన్సీ ప్రాంతాలలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పందిపంపుల,మసివాగు, కొంగరవాగు,ఉధృతంగా ప్రవహించడంతో పెద్ద చెరువులో నీటి సామర్థ్యం 16.5 అడుగులకు చేరి అలుగుపై నుండి నీరు పారింది.ఈ నెల 22న చెరువులో నీరు 12 అడుగులకు చేరింది.మంగళవారం వచ్చిన ఒక రోజు వర్షానికి 4.5 అడుగులకు చేరి,మొత్తం 16.5 అడుగుల నీటి సామర్థ్యంతో బయ్యారం చెరువు నిండుకుండలా ఉంది.దీనితో మండలంలో రైతులు తమ వ్యవసాయ పనులలో నిమగ్నమై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ద

## భద్రాచలం-వెంకటాపురం బస్సు సౌకర్యం కల్పించండి!

**వెంకటాపురంనూగూరు జులై 23 సూర్య మేజర్ న్యూస్**

భద్రాచలం-వెంకటాపురం వరకు గత నెల రోజుల నుంచి బస్సులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వెంకటాపురం మండల ప్రజలు అంటున్నారు. ఎదిర నుంచి వెంకటాపురానికి తమ పిల్లలు బడికి, కాలేజీకి వెళ్లాలంటే కష్టంగా ఉందని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదిర-వెంకటాపురం ఆటో ఎక్కి వెళ్లాలంటే రూ.100 ఛార్జీ తీసుకుంటున్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని వెంకటాపురం మండల ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం



**పాలకుర్తి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని "ఆరుద్రోత్సవం" కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. బుధవారం రాత్రి 9 గంటల వరకు వైభవంగా నిర్వహించారు. పంచ హారతులు కుంభహారతి నక్షత్ర హారతి నాగ హారతి ఈ విధంగా విశేష హారతులతో గర్భాలయ దీపోత్సవంలో నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ,దేవగిరి అనిల్ కుమార్,మత్తగజం నాగరాజు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య)**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తెలిపారు. కావున మండలంలోని పార్టీ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు.

# ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం

## ⇨సంతోషంలో ఏజెన్సీ గ్రామ ప్రజలు

**బయ్యారం,సూర్య,జులై 23.**

బయ్యారం మండలంలో సుమారుగా 90 ఆమ్లెట్ గ్రామాలు 29 పంచాయతీలు 17 రెవెన్యూ గ్రామాలు




ఉన్నాయి.మండల సరిహద్దు ప్రాంతం సుమారు 20 నుండి 25 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.పలు గ్రామాలను కలుపుతూ ప్రధాన రహదారులు ఉన్న బస్సు సౌకర్యం లేక ఏజెన్సీలోని పల్లె జనం సొంత వాహనాలు,ఆటోలపై ఆధారపడి ప్రయాణం సాగిస్తూ జీవనం గడుపుతున్నారు.దీనిపై జూన్ 20 మంత్రి పొంగులేటి బయ్యారం మండల


మంత్రి పొంగులేటి నేటి బయ్యారం పర్యటనలోనైనా ఏజెన్సీ ప్రజల ఆర్టీసి బస్ కల నెరవేరేనా....?

-మండలంలో ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించండి.

పర్యటన సందర్భంగా ఏజెన్సీలో ప్రజల ఆర్టీసీ బస్సు కల నెరవేరేనా అనే శీర్షిక కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు.ఈ మధ్య కాలంలో నారాయణపురం రామచంద్రాపురం గ్రామ ప్రజలు ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు ఏజెన్సీ పల్లెలో బస్సు సౌకర్యం కల్పించి,ప్రజల సౌకర్యార్థం రవాణా సౌకర్యం కల్పించాలని పలు వినతులతో కూడిన వినతి పత్రం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇవ్వడంతో బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి బయ్యారం నుండి రామచంద్రాపురం మీదుగా మిర్యాలపెంట గ్రామం నుండి ఇల్లందు వరకు ఏజెన్సీ పల్లెలను కలుపుతూ కలుపుతూ మహబూబాబాద్ డిపో నుంచి పల్లె వెలుగు బస్సులను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు.దీనితో పల్లె ప్రజలు,మహిళలు మహాలక్ష్మి పథకంతో ఫ్రీ బస్ సౌకర్యంతో సంతోషం ప్రయాణం చెయ్యొచ్చని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



### పంది పంపుల వాగు ఉధృతితో రెండు గ్రామాల మధ్య రాక పోకలకు అంతరాయం.

**-ముందస్తు జాగ్రత్తలతో అధికారులు.**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 23.**



మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కోయగూడెం,సుద్దరేవు నుండి కంబాల పల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై పంది పంపుల వాగు మసివాగు రెండు పోటెత్తడంతో సుద్దరేవు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై వాగు నీరు పొంగి ప్రవహించడంతో రెండు గ్రామల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారి తహశీల్దార్ నాగరాజు,సిఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి బుధవారం మండలంలో వాగుల ఉధృతిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు ఉధృతి తగ్గిన తరువాత రాక పోకలు సాగించాలని,రైతులు పొలం పనులకు వెళ్లేందుకు వాగు దాటే ప్రయత్నం చేయరాదని,చేపల వేటకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని,గ్రామస్తులకు సూచించారు.రహదారికి అడ్డుగా ట్రాక్టర్ నిలిపి రాక పోకలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,ఆర్ఐ సందీప్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి రెడీ!

- ⇨ఆశావాహుల్లో రిజర్వేషన్ పై ఉత్కంఠ
- ⇨రెండు రోజుల్లో నోటిఫికేషన్ కు ఛాన్స్
- ⇨సమాయత్తమువుతున్న రాజకీయ పార్టీలు

**భీమదేవరపల్లి, జూలై 23(మేజర్ న్యూస్ సూర్య):**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధం అయ్యారు. ఏర్పాట్లలో బిజీబీజీగా మారుతున్నారు. త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అధికారులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. దీనికి సంబంధించి ఆయా రాజకీయ పార్టీలు కూడా సమయతం అవుతున్నాయి. ఎన్నికలకు సంబంధించి భీమదేవరపల్లి మండలంలో అధికారులు ఎన్నికల కేంద్రాలు కూడా సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ప్రక్రియను కూడా సంబంధిత అధికారులు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా పోలింగ్ కేంద్రాలకు ఆసిస్టెంట్లు, సిబ్బంది కేటాయింపు కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించిన అధికారులు ఎన్నికల నియమావళికి సంబంధించి అవగాహన కార్యక్రమాలను కూడా పూర్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు,





అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఉన్నతాధికారులు భావించి దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటున్నారు.

### రెండు రోజుల్లో నోటిఫికేషన్ కు ఛాన్స్

రెండు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబందించి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీనికి సంబంధించి రాష్ట్ర అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పుటికే కింది స్థాయి అధికారులను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినేట్ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. దాన్ని ఆమోదించాలని ప్రభుత్వం గవర్నర్ వద్దకు ఫైలు పంపిన విషయం తెలిసిందే. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ ఆర్డినెన్స్ రాకపోతే హస్తం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు, కేటాయించేందుకు సిద్ధం అవుతోంది. పక్కా ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ రిజర్వేషన్ల అంశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి గణనీయంగా లబ్దిపొందాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది. వచ్చే ఎన్నికల్లో గ్రామాల్లో సత్తా చాటాలని ప్లాన్ చేస్తోంది. రిజర్వేషన్ల అంశంతో ఇతర పార్టీలను బలంగా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ ముందుకు సాగుతోంది.

### సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీలు..

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిద్ధం అవుతున్నారు. వచ్చే ఎలక్షన్ లో తమ పార్టీలు సత్తా చాటాలని బలంగా భావిస్తున్నారు. అందుకు సంబంధించి ఆయా పార్టీలు ఇప్పటికే ప్రణాళికలు రచిస్తున్నాయి. మరోపక్క రిజర్వేషన్లపై ఆశావాహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.



# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి..

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్..**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం..**

**కేసముద్రం, జూలై 23:**

విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం,కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, కల్వల టీఎస్ పాఠశాల లలో తరగతులు బహిష్కరించి బంద్ చేపించారు.ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకర మని, ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్నా, వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి ఉండాలి కాని మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరిం చకపోవడం చాలా విచారకరమని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూత బడిన ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని,విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పర్యవేక్షించా లని, పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముదురకోల అనిల్, పవన్ కళ్యాణ్, తోట విగ్నేష్,నీరుటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

